871) సామంతం / కాపీ

*****************************************************************************************************

శ్రీఅన్నమాచార్య సంకీర్తనములు ( ద్వితీయ భాగము - 1000 కీర్తనలు )
*Documented by: Sree Rama Chandra Murty Sistla (Sree Sistla)*
*****************************************************************************************************

ప॥ ఓయమ్మా ఇంతయేల వద్దనరే । నాయముగాదిందరిలో నగుబాటు తనకు ॥

చ॥ చక్కనొక్కితిని సెలవి నవ్వితిని । మక్కువతో ఎంతైన మాటాడడు ।
మొక్కూ మొక్కితిని మోనాన నుండితిని । యెక్కుడు దిట్టితీనంట నెగ్గువట్టీ నితడు ॥

చ॥ ఇచ్చకము చేసితి ఇచ్చితి విడమును । కర్చుపెట్టి యెంతైనా కరగడు ।
ముచ్చటలాడితిని మోవిచూచితి తన్ను । పచ్చిగా చేసితినంటా పగచాటీనితడు ॥

చ॥ కన్నులా జొక్కితిని కాగిటానించితిని । మన్నించే రతియెంతైనా మానడు ।
సన్నల మెచ్చితిని ఛాయలహెచ్చితిని । ఇన్నిటా శ్రీవేంకటేశుడెంత జాణే యితడు ॥